“తన్ను ఎందరంగీకరింతురో వారందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.” (యోహాను 1:12)

మీరును పాపక్షమాపణ పొందుకొనుటకు ఆశపడినట్లైతే మీ పాపములను తండ్రియైన దేవుని యొద్ద ఈ విధముగా ఒప్పుకొనుడి. (రోమా 10:9) “తండ్రియైన దేవా, నేను ఒక పాపిని, నా యొక్క పాపముకై ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో మరణించాడు అని విశ్వసిస్తున్నాను. యేసుక్రీస్తునే నా యొక్క ప్రభువుగాను, నా రక్షకుడుగాను హృదయములో అంగీకరించుచున్నాను. ఆమెన్” అని ప్రార్థించండి.

మానవుడు తానే తన ఆత్మ రక్షణకై అనేక మార్గములను వెదికి మోసపోవుచుండగా, మానవునికి దేవుడు చూపించిన మార్గమైన ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుడి . ఈ తీర్మానము మీ జీవితమునకు ఒక నూతనమైన మలుపుగా ఉండును అనునది నిశ్చయం. అప్పుడు మీ జీవిత ప్రయాణము అర్ధవంతముగాను, గమ్యము కలిగినదిగాను మారును.

ఈ సంగతులను గూర్చి ఇంకా అధికముగా తెలుసుకొనవలెనని కోరినట్లైతే క్రింద ఉన్న విలాసమును సంప్రదించగలరు.

SATHGAMAYA MEDIA FOUNDATION

# జీవితములో ఒక మలుపు ఎక్కడ ఆ మలుపు



# జీవితములో ఒక మలుపు

# ఎక్కడ ఆ మలుపు

మానవ జీవితము ఒక ప్రయాణము వంటిది. ఈ ప్రయాణములో విజయమునకు కావలసిన తీర్మానములను సరియైన సమయములో మనము ఎన్నుకొనవలసిన వారమై యున్నాము. ప్రయాణము చేయు ప్రతి వ్యక్తి ఒక గమ్యము కలిగినవాడుగా ఉండాలి. గమ్యము లేని ప్రయాణము వ్యర్థముగా ఉండును. పుట్టుకతో ప్రారంభించి మరణముతో ముగుయు ఈ ప్రయాణములో మనము అనేక తీర్మానములను చేయుచున్నాము. కానీ జీవితమను ఈ ప్రయాణములో ఏదో ఒక చోటున మలుపు అనునది అవసరమై యున్నది.

చదువుద్వారా, ఉద్యోగముద్వారా, వ్యాపారముద్వారా, వివాహముద్వారా, పట్టాలు, పదవులు దొరుకుటద్వారా లేక అకస్మాత్తుగా ధనికులగుట ద్వారా మన యొక్క జీవితములో ఒక మలుపు రావాలని మనము ఆశకలిగి యుంటాము. దానికై ఎంతో ప్రయాసపడుతాము, కానీ వీటి ద్వారా కలుగు సుఖ సంతోషాలు మరణము వరకు మాత్రమే నిలిచి యుండును. మరణము తరువాత మనము సంపాధించిన వీటన్నిటిని మనము తీసుకొని వెళ్ళలేము. మరణము తరువాత మనము ఈ లోక యాత్ర ముగించుకొని మనము వేరొక చోటుకు వెళ్ళుచున్నాము. కారణము అంతము లేని ఆత్మ మానవునికి ఇవ్వబడియున్నది.



ఆత్మ శరీరమునుండి వేరుచేయబడునప్పుడే మరణము సంభవించుచున్నది . చివరిలో అది దేవుడు నివసించు స్థలమైయున్న పరలోకమునకో లేక శిక్షకు పాత్రయైయున్న నరకమునకో వెళ్ళును. ఈ రెండు స్థలములలో ఎక్కడికి వెళ్లవలెనో అనునది ప్రాణముతో ఉన్నప్పుడే మనము తీర్మానించుకొనవలెను. మానవుడు పాపములోనే జీవించుచున్నాడు, పాపములోనే జీవించుచూ పాపములోనే మరణించినట్లైతే అతడు నిత్య నరకమునకు వెళ్ళువాడుగా ఉన్నాడు. పాపియైన మానవుడు నరకమునకు వెళ్ళులాగున ఇకను ఏమి చేయనవసరము లేదు కానీ పరలోకమునకు వెళ్ళుటకు మాత్రము ఒక దైవీకమైన నిబంధనను పాటించవలెను.

మీరు ఎరిగియుండవలసినదియు, గ్రైకొనవలసినదియునైన దైవీక నిబంధన పరిశుద్ధ గ్రంధములో చెప్పబడియున్నది. మానవుడు జన్మములోనూ, క్రియలలోనూ పాపియైయున్నాడు. “ఏ భేధము లేదు అందరు పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు.” (రోమా 3:23) పాపియైన మానవుని నిర్జీవమైన మంచిక్రియలను దేవుడు అంగీకరించడు. మంచివారుగా భావించి మోక్షమును పొందుకొనుట అనునది అసాధ్యమైన కార్యము. కావుననే పాపముతో నిత్య నరకము వైపు వెళ్ళుచున్న మానవునిపై కనికరపడి ఒక రక్షణ మార్గమును సిద్ధపరచుటకై దేవుడు తానే మనుషుని పోలికగా పుట్టి ఈ లోకమునకు వచ్చెను. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన తానే మన పాపములకొరకు పాపపరిహారార్ధబలిగా సిలువలో మరణించెను. మానవుడు అనుభవించవలసిన నరకశిక్షకు ప్రతిగా ఆయన సిలువలో వేదనను అనుభవించెను. (పిలిప్పీ 2:6-10) పరలోకమునకైన మార్గమును తెరిచాడు. అంతమాత్రమేకాక ఆయన దేవుని కుమారుడు అని నిరూపించులాగున మూడవ దినమున పునరుత్థానుడై లేచెను. ఆయనయందు విశ్వసించు వారిని పరలోకమునకు తీసుకొనివెళ్ళుటకు ఆయన మరల రానైయున్నాడు.

ప్రభువైన యేసుక్రీస్తు మానవుని పాపపరిహారము నిమిత్తము అవసరమైన సమస్తము సిలువలో చేసి ముగించెను. కానీ ఒక్కొక్క వ్యక్తి వ్యక్తిగతముగా నాయొక్క పాపక్షమాపన కొరకై ప్రభువైన యేసుక్రీస్తు నాకు బదులుగా మరణముపొందెను అని విశ్వసించవలెనని ఆయన కోరుచున్నాడు.